క్లుప్తంగా

ఓటరు స్లిప్‌ల పంపిణీ

ఖానాపూర్: ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో బీఎల్‌వోలు ఓటుహక్కు కల్గిన వారికి ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేశారు. ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఏర్పాటు పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కును సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

వ్యాక్సిన్లు వేయించాలి


చిన్నారులకు టీకా వేస్తున్న ఏఎన్‌ఎం

ఖానాపూర్: పట్టణంలోని బర్కత్‌పుర అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులతోపాటు గర్భిణులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. శివరాత్రి పండుగ నేపథ్యంలో ఒకరోజు ముందుగా ఈ కార్యక్రమం చేపట్టామని.. చిన్నారులకు విధిగా వ్యాక్సిన్లు వేయించాలని ఏఎన్‌ఎం పద్మ పే ర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నారా యణ, సుప్రియ, పుష్పలత పాల్గొన్నారు.

విధిగా పన్నులు చెల్లించాలి


రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్పీవో సుదర్శన్

కుంటాల: సకాలంలో ఇంటి, నీటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని డీఎ ల్పీవో సుదర్శన్ పేర్కొన్నారు. మంగళవారం కుంటాల గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సంతృప్తి చేశారు. ము రుగుకాల్వలను వెంటనే శుభ్రం చేయించాల ని సూచించారు. ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ నీటిని ప్రజలకు అందించాలని ఆదేశించారు. ఎంపీవో రహీంఖాన్, పంచాయతీ కార్యదర్శి రాజబాపు తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన


కేంద్రం పరిశీలిస్తున్న సీఐ నైలు

కుంటాల: ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కుంటాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం భైంసా రూరల్ సీఐ నైలు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంఈవో ముత్యం, ఎస్సై భాస్కరాచారి ఉన్నారు.

వీడ్కోలు వేడుక


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కుంటాల: మండలంలోని కల్లూరు వాసవి ఉన్నత పాఠశాలలో మంగళవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుక నిర్వహించారు. విద్యార్థులు ఇష్టంగా చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని జెడ్పీ మాజీ చైర్మన్, కళాశాల చైర్మన్ లోలం శ్యాంసుందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకుంటున్నాయి. ప్రిన్సిపాళ్లు గట్టుపల్లి శ్రీనివాస్, సంతోష్, కడార్ల హరిప్రసాద్, జానకీరాం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవం

మామడ: మండలంలోని కప్పన్‌పల్లి గ్రామంలో మంగళవారం చిల్కలయ్య ఆలయాన్ని ప్రారంభించారు. గ్రామంతోపాటు సమీప ప్రాంతాల్లోని భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుంచు భూమేశ్, అన్వేశ్‌రెడ్డి, సార్ల నర్సయ్య తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌గా రాంచందర్



కుభీర్: మండల నూతన తహసీల్దార్‌గా రాంచందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా ఉన్న డీటీ అశోక్‌కుమార్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు.

28న సదస్సును జయప్రదం చేయాలి

ఖానాపూర్: ఢిల్లీలో ఈ నెల 28న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆలిండియా కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఆలిండియా సదస్సును జయప్రదం చేయాలని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య కోరారు. మంగళవారం పట్టణంలోని పట్టణ పార్కులో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధనికులు, పేదల మధ్య అసమానతలు పెరిగాయన్నారు. నిత్యావసర ధరలు పెరిగి సామాన్య ప్రజలకు జీవనం కష్టంగా మారిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజన్న, ఎల్లయ్య, శంకర్, గోరెబాయ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ప్రకృతి సోయగం..



బంగల్‌పేట్ చెరువులో సూర్యుడి ప్రతిబింబం


కొమ్మలపై పక్షులు

ప్రకృతిలో అద్భుతాలకు కొదువలేదు.. ఉరుకుల, పరుగులతో కూడిన ఆధునిక జీవితంలో కాసేపు ప్రకృతి ఒడిలో గడిపితే ఒత్తిడి దూరమై మనసుకు ఎంతో ఉల్లాసం, ఉత్తేజం కల్గుతుంది. జిల్లాకేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బంగల్‌పేట్ చెరువు వద్ద రోజు ఉదయించే సూర్యుడు, పక్షుల కిలకిలలు, గుట్టలు, చుట్టూ పచ్చదనం, భానుడు అస్తమించే వేళ ఆకాశంలో ఏర్పడే అద్భుత దృశ్యాలు ప్రకృతి ప్రేమికులను కనువిందు చేస్తున్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్


చెరువుగట్టు సమీపంలో


చెరువు వద్ద పచ్చదనం


కోతుల గుంపు సందడి

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

- భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్


మాట్లాడుతున్న ఏఎస్పీ అవినాష్‌కుమార్

భైంసాటౌన్: పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఏఎస్పీ అవినాష్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఓవైసీనగర్‌లో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 105 బైక్‌లు, 04 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించా లని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహన ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని, అనుమానిత, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, అనవసర మెసేజ్, కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. సీఐ గోపీనాథ్, ఎస్సైలు మహ్మద్ గౌస్, శ్రీనివాస్ యాదవ్, కరీం, సిబ్బంది పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు బోనాలు


బోనాలతో మహిళలు

నిర్మల్ రూరల్: మండలంలోని అక్కాపూర్ గ్రామంలో రేణుకా ఎల్లమ్మకు మంగళవారం బోనాలను నైవేద్యంగా సమర్పించారు. నిర్మల్ గీత పారిశ్రామిక సహకార సంఘ కార్యాలయం నుంచి మంగళ హారతుల నడుమ అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం అమ్మవారి కళ్యాణం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శోభారాణి, సత్యనారాయణగౌడ్, జీవన్‌గౌడ్, లింగాగౌడ్, దేవేందర్‌గౌడ్, రాజాగౌడ్, వేణుగోపాల్‌గౌడ్, కృష్ణమోహన్‌గౌడ్, రవీందర్‌గౌడ్, మురళిగౌడ్, గణేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్, సాయిబాబాగౌడ్, గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం


కడెం : ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

కడెం: పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు సతీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కొండాపూర్ లక్ష్మణ్, జగన్‌రెడ్డి, లింబన్న, యాదగిరి, భూమేశ్, సత్యం, కన్నె శ్రీనివాస్, రాజన్న, శేఖర్ తదితరులున్నారు.

లక్ష్మణచాంద: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది. చివరిరోజు మండలంలోని రాచాపూర్‌లో గ్లోబల్ అభ్యాస్ పాఠశాలలో పట్టభద్రుల వద్దకు వెళ్లి నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు. అనంతరం లక్ష్మణచాంద వాణి స్కూల్‌లో ప్రచారం చేపట్టారు. ఇందులో బిట్లింగ్ రజనీకాంత్, అస్గర్, సమ్మెట రవి, సోన్న భీమేశ్, ముద్రబోయిన వినేశ్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని కుస్లి, అంజనీతాండ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, అజీమ్, కొంద్ర రమేష్, ఉమామహేశ్వర్, జీవన్‌రావు తదితరులు ఉన్నారు.

బాసర: పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ బలపరుస్తున్న నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మామ్మాయి రమేశ్ అన్నారు. మంగళవారం పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం


కుంటాలలో ప్రచారం చేస్తున్న నాయకులు

కుంటాల: బీజేపీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొమురయ్యను గెలిపించాలని కోరుతూ మంగళవారం కుంటాలలో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జక్కుల గజేందర్, తాటి శివకల్యాణ్, గజేందర్ పాల్గొన్నారు.

ముధోల్: అంజిరెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి ధర్మపురి సుదర్శన్, తాటేవార్ రమేశ్ ప్రచారం నిర్వహించారు. ముధోల్‌లోని పలు పాఠశాలలకు వెళ్లి బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. సోషల్ మీడియా ఇన్‌చార్జి నరేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొమురయ్యకు ఓటు వేసి గెలిపించాలని బీజేపీ మండలాధ్యక్షుడు కాల్వ నరేశ్ అన్నారు. మండలంలోని ధని, కుప్టి, రాంసింగ్‌తండా, కౌట్ల(బి), జామ్, ఆలూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విలాస్, రాంశంకర్‌రెడ్డి, చెన్న రాజేశ్వర్, నర్సయ్య, చిన్నయ్య, తిరుమల చారి, లింగారెడ్డి, దేవన్న తదితరులు ఉన్నారు.

కార్యకర్తలతో సమావేశం..

భైంసాటౌన్: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులైన అంజిరెడ్డి, కొమురయ్యను గెలిపించుకోవాలని ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్ రవీంద్ర విశ్వనాథ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీజేపీ సిద్ధాంతాలకు, క్రమశిక్షణకు మారుపేరని.. ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో సీఎం రేవంత్ విఫలమయ్యారన్నారు. కార్యకర్తలు, నాయకులు ప్రతి ఓటరును సంప్రదించి ఓటు కోసం అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమంలో భైంసా ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశ్‌బాబు, నియోజకవర్గ కన్వీనర్ సాయినాథ్, పట్టణ అధ్యక్షుడు మల్లేశ్వర్, మండల అధ్యక్షురాలు సుష్మరెడ్డి తదితరులున్నారు.

విద్యార్థులు మంచిగా చదువుకోవాలి

- ఎమ్మెల్యే రామారావ్ పటేల్


వేడుకలో ఎమ్మెల్యే రామారావ్ పటేల్, నేతలు

తానూరు: ఉన్నత చదువులతోనే భవిష్యత్ బాగుంటుందని.. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని వాగ్దేవి పాఠశాల వార్షికోత్సవం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి వెలగించి మాట్లాడారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, శివాజీ పటేల్, లక్ష్మణ్, బాశెట్టి రాజన్న, పోతారెడ్డి, ప్రిన్సిపాల్ అరవింద్‌రెడ్డి, అవినాశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులకు జలాభిషేకం


విగ్రహాలకు జలాభిషేకం చేస్తున్న భక్తులు


గోదావరి జలాలతో వస్తున్న మహిళలు

ఖానాపూర్: శివరాత్రి పండుగ నేపథ్యంలో మండలంలోని దిలావర్‌పూర్ రాజరాజేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు మంగళవారం జలాభిషేకం చేశారు. స్థానిక గోదావరి జలాలను ఆలయానికి తీసుకొచ్చి మూల విరాట్ ప్రతిమకు అభిషేకం చేశారు. అర్చకులు ప్రశాంత్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.

కష్టపడి చదవాలి


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

లోకేశ్వరం: విద్యార్థులు కష్టపడి చదివి తమ జీవితాన్ని అందంగా తీర్చిదిద్దుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ గౌతమ్ అన్నారు. మంగళవారం లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. విఠల్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నవీన్, చిన్నయ్య, మహేందర్, హరీశ్ ఉన్నారు.

ముస్తాబైన శివాలయాలు

- నేడు మహాశివరాత్రి
- భక్తులకు ఇబ్బంది కల్గకుండా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు


బాసరలోని గోదావరి తీరం వద్ద శివలింగం

బాసర: మహాశివరాత్రి పండుగ సందర్భంగా బుధవారం(నేడు) నిర్వహించే వేడుకలకు జిల్లావ్యాప్తంగా శివాలయాలు ముస్తాబయ్యాయి. బాసరలో గోదావరి నది తీరాన ఉన్న శ్రీ సూర్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు గోదావరిలో పుణ్యస్నానాల అనంతరం శివాలయంలో స్వామివారిని దర్శించుకుంటారు. తెల్లవారుజాము నుంచే వేదపండితులు వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారికి అభిషేకం చేయనున్నారు.

శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం తరఫున క్యూలైన్లు, షామియాలు, తాగునీరు, గోదావరి నది పుష్కర ఘాట్ల వద్ద గజ ఈతగాళ్ల ఏర్పాటు చేసిన ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి తెలిపారు.

తానూరు: మండలంలోని భోసిలో ఉన్న కాశీవిశ్వనాథ్ ఆలయం శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. రెండు రోజులపాటు ఆలయంలో ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఇక్కడ పూజలు చేస్తే నాసిక్‌లోని కాశీవిశ్వనాథుడి ఆలయంలో పూజలు చేసిన పుణ్యం దక్కుతుందని భక్తులు తరలివస్తుంటారు.

భైంసారూరల్: మండలంలోని సిరాల గ్రామంలో ఇనుపరాళ్ల గుట్టపై హరిహరాలయం వేడుకలకు ముస్తాబైంది. ఎక్కడా లేని విధంగా ఈ ఆలయంలో రెండు శివలింగాలు భక్తులకు దర్శనమిస్తాయి. భైంసా నుంచి నాందేడ్ వెళ్లే మార్గంలో 61వ జాతీయ రహదారిపై పాంగ్రి ఎక్స్‌రోడ్డు వద్ద నుంచి సిరాల వెళ్లే మార్గం గుండా మూడు కిలోమీటర్లు ప్రయాణిస్తే ఆలయం వద్దకు చేరుకుంటారు. భైంసా నుంచి బాసర వెళ్లే మార్గంలోనూ ఇలేగాం గ్రామం మీదుగా ఆరు కిలో మీటర్లు ప్రయాణిస్తే సిరాల గ్రామం చేరుకోవచ్చు.

ముధోల్: మండలకేంద్రంలో పశుపతినాథ్ ఆలయంలో వేడుకలకు ఏర్పాట్లు చేసినట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. 2007లో తవ్వకాల్లో బయటపడిన లింగానికి పశుపతినాథ్‌గా నామకరణం చేసి.. పూజలు నిర్వహిస్తున్నట్లు పండితులు తెలిపారు. ఆవరణలో కొనసాగుతున్న అఖండ హరినామ సప్తాహం బుధవారం ముగియనుంది.

మామడ: మండలంలోని బూరుగుపల్లి శివాలయాన్ని ముస్తాబు చేశారు. జిల్లాకేంద్రం నుంచి 10 కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఈ ఆలయాన్ని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. మంగళవారం ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు ఏర్పాట్లను పరిశీలించారు.

కుభీర్: మండల కేంద్రంలోని శివాలయాలతోపాటు, పార్డి(బి) రాజరాజేశ్వర మందిరం, పింగర్ పహాడ్, జటాశంఖర్ మందిరం, బ్రహేశ్వర్‌లోని బ్రహేశ్వర్ మందిరం, సిర్పెల్లి మల్లన్న ఆలయం, నిగ్వాలోని శివాలయం వద్ద ఏర్పాట్లు చేశారు.


ముధోల్‌లోని పశుపతినాథ్ ఆలయం

ఖానాపూర్: మండలంలోని దిలావర్‌పూర్‌లోని రాజరాజేశ్వర ఆలయం, తర్లపాడ్ ఓంకారేశ్వర ఆలయం, పాతఎల్లాపూర్ అన్నపూర్ణ మహాదేవాలయం తదితర ఆలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు.

ఖానాపూర్: శివరాత్రి పండుగ నేపథ్యంలో ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా మహిళల కోసం తాత్కాలికంగా ఓ గదిని ఏర్పాటు చేశారు. గోదావరి పరిసరాలను సిబ్బందితో శుభ్రం చేయించారు.


భైంసారూరల్: సిరాలలోని హరిహర ఆలయంలో జోడు శివలింగాలు


తానూరు : భోసిలో ముస్తాబైన కాశీ విశ్వనాథుడి ఆలయం


మామడ : బూరుగుపల్లి శివాలయం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్సై సందీప్

సంక్షిప్త వార్తలు

'పది' విద్యార్థులను పాఠశాలకు పంపించాలి

ఖానాపూర్: వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పదో తరగతి విద్యార్థులను విధిగా పాఠశాలకు పంపాలని మస్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నరేందర్‌రావు కోరారు. సోమవారం పాఠశాలలో సాంఘిక శాస్త్ర అభ్యాస పరీక్షకు హాజరుకాని విద్యార్థుల నివాసాలకు మంగళవారం సిబ్బందితో కలిసి వెళ్లారు. పరీక్షల వేళ ఇళ్ల వద్ద ఉంచకుండా పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం గైర్హాజరైన ఆరుగురు విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్లి పరీక్ష ఏర్పాటు చేశారు.

నల్లాలకు మరమ్మతు

ముధోల్: వేసవి దృష్ట్యా మండలకేంద్రంలోని పలు కాలనీల్లో నీటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈవో అన్వర్ అలీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పలు నల్లాలకు మరమ్మతులు చేసి బిగించారు.

ఫ్యాన్లు అందజేత

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న అన్నపూర్ణ మహదేవ ఆలయానికి శివాజీనగర్ కాలనీకి చెందిన దుర్గి అజ య్‌గౌడ్ రెండు సీలింగ్ ఫ్యాన్లను విరాళంగా అందజేశాడు. మంగళవారం ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాలేరి జనార్దన్, సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఆల య కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

నర్సరీలు పరిశీలన

లక్ష్మణచాంద: గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో రాధ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పీచర, ధర్మారం, మల్లాపూర్ గ్రామాల్లో పర్యటించి నర్సరీలను, సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించారు. అనంతరం పీచర ఉన్నత పాఠశాలకు వెళ్లి పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఆందోళన చెందకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెరిగేలా చూడాలి

లోకేశ్వరం: గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో పకడ్బందీగా మొక్కల పెంపకం చేపట్టాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంతోపాటు గౌడిసెరా, సాత్‌గాం గ్రామాల్లోని సెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీ, పల్లెప్రకృతి వనం పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి సేంద్రియ ఎరువు తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పంచాయతీ కా ర్యదర్శి రాజేశ్వర్, ఎఫ్ఏ శ్రీనివాస్ ఉన్నారు.

పాఠశాలల్లో ముందస్తు వేడుకలు

ముధోల్: మండలకేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో మంగళవారం ముందస్తు శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివలింగాన్ని ఏర్పాటు చేసి పూజలు, శివపార్వతులకు కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని గుజిరిగల్లి శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో మంగళవారం ముందస్తు మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. చిన్నారులు శివుడి వేషధారణలో సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో సుశీల్‌రెడ్డి

మామడ: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సుశీల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మామడ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వేసవిలో భూగర్భజలాలు తగ్గి నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందన్నా రు. పైపులైన్ లీకేజీలకు సమస్యలు ఉంటే ఎ ప్పటికప్పుడు మరమ్మతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీఓ గంగాసాగర్‌రెడ్డి, మిషన్ భగీరథ డీఈ అభినవ్ గౌడ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ క్రాంతి ఉన్నారు.